www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 19 జనవరి 2023



నందమూరి తారక రాముడికి ఘన నివాళి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని మాజీ మేయర్ కఠారి హేమలత దర్గాసర్కిల్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు యువత నేతృత్వంలో రక్తదాన శిబిరం, అన్న క్యాంటిన్ అన్నదానం నిర్వహించారు. టిడిపి చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యాక్షులు కాజూరు బాలాజి నేతృత్వంలో జిల్లా పరిషత్ ఎదుట ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళ్ళు అర్పించి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న తెలుగుయువత నేతలు

మరింత రుచికరంగా గోరుముద్ద

- బడి బయట పిల్లలను బడికి వచ్చేలా చర్యలు
- పరీక్షల్లో వెనుకబడ్డ విద్యార్థులపై శ్రద్ధచూపాలి : కలెక్టర్


విద్యాశాఖ అధికార్లతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని, ఇంతటి ప్రాధాన్యత అంశంకు సంబంధించి విద్యాశాఖ అధికారులు విద్యాప్రమాణాల పెంపుపై, బడిబయటి పిల్లలను బడికి పంపే అంశంపై ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ జిలా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు, సమగ్ర శిక్షా ఏపిసి వెంకట్రమణా రెడ్డిలతో కలసి మండల విద్యాశాఖ అధికారులు, ఏపిఎంలతో బడిబయటి పిల్లలను పాఠశాలలో చేర్పించే అంశం, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు, బయోమెట్రిక్ అటెండెన్స్, మధ్యాహ్న భోజనం తనిఖీ, సమ్మేటివ్ అసెస్మెంట్, ఇతర సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. ఇందులో ప్రధాన అంశమైన అక్షరాస్యత పెంపుకు సంబంధించిన చర్యల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కషి చేస్తూ బడిబయట పిల్లలు పాఠశాలలకు వచ్చేలా చర్యలు చేపట్టేదుతున్నదని, ఈ దిశగా అధికారులు కషి చేయాలన్నారు. జిల్లాలో బడి బయట పిల్లలను బడిలో చేర్పించి ప్రతివిద్యార్థికి ఒక ఉపాధ్యాయుడిని అనుసంధానం చేసి బ్రిడ్జ్ కోర్స్‌ను నిర్వహించాలని ఆదేశించారు. నాన్ రెసిడెన్షియాల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్లు పలమనేరు, పుంగనూరు, గంగవరం, పెద్దపంజాణిలలో ఉన్నాయన్నారు. సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు బడిబయటి పిల్లలు పాఠశాలకు వచ్చేలా సమన్వయముతో పని చేయాలన్నారు. అలాగే ఎంపిడిఓలు మండల స్థాయిలో, వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో విద్యాశాఖ అధికారులు సమన్వయం చేసుకుని కలిసి పనిచేయాలని సూచించారు. జగనన్న గోరు ముద్దకు సంబంధించి జిల్లాలో మొత్తం 2,455పాఠశాలలు ఉన్నాయని, 2,392 పాఠశాలలో 95శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించుకుంటున్నారని తెలిపారు. 81 నుంచి 95శాతం వరకు 44 పాఠశాలల్లోని విద్యార్థులు వినియోగించుకుంటున్నారని, జగనన్న గోరుముద్దను మరింత రుచికరంగా నాణ్యతతో విద్యార్థులకు అందించడం ద్వారా పోషక విలువలతో కూడిన కోడి గుడ్డు, చిక్కి రోజూ విద్యార్థులకు అందడంతో పిల్లలు మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. పేదరికం లో ఉన్న పిల్లలకు జగనన్న గోరుముద్ద ఒక వరం లాంటిదని, ఆడపిల్లలో అనీమియా సమస్య నివారణకు ఇది ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ప్రతి పాఠశాలలో వారానికి సరిపడా కోడిగుడ్లు, చిక్కి ఉన్నవీ లేనిది పరిశీలించి సంబంధిత ఉపాధ్యాయులు ఇందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశమునకు సంబంధించి జిల్లాస్థాయి విద్యాశాఖ అధికారులు మొదలు, ఏపిఎంలు, మండలస్థాయిలోని అధికారులు వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీస్‌లు పరిశీలించాలని సూచించారు. రెండవ విడత నాడు - నేడుకు సంబంధించి పాఠశాలల్లో జరుగుతున్న 10 కాంపోనెంట్ పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. పాఠశాల తనిఖీల్లో భాగంగా వారు గుర్తించిన సమస్యలను సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, అప్‌లోడ్ చేసిన సమస్యలు పరిష్కారం అయినది, లేనిది విద్య శాఖ అధికారులు పరిశీలించి వీటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల విద్యాప్రమాణాలకు సంబంధించి నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్‌కు సంబంధించి నిర్వహించిన పరీక్షల్లో మార్కులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఈఅసెస్మెంట్‌లో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దష్టి సారించి వారి విద్యాప్రమాణాల పెంపునకు చర్యలు చేపట్టాలన్నారు. బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఆదేశించారు.

ప్రజాతంత్ర హక్కుల్ని కాపాడుకుందాం

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకుందాం: యుటిఎఫ్ పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: యుటిఎఫ్, పిడిఎఫ్, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన అభ్యర్థులను 2023లో జరగబోయే గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీలుగా గెలిపించుకోవడం ద్వారా ప్రజాతంత్ర హక్కులని కాపాడుకుందామని యుటిఎఫ్ చిత్తూరు జిల్లా కార్యవర్గం పిలుపునిచ్చింది. యుటిఎఫ్ చిత్తూరు జిల్లా కార్యాలయంలో బుధవారం రాష్ట్ర జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాధారణ నిరసన కార్యక్రమం చేయడానికి కూడా వీలులేని పరిస్థితులు ఈరోజు రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల కనీసకు హక్కుల్ని కూడా ప్రభుత్వ నెరవేర్చడం లేదని విమర్శించారు. విద్యారంగంలో విలీనం పేరుతో పాఠశాలల, ఉపాధ్యాయుల పోస్టులను కుదింపు చేస్తున్నారని విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు ఉద్యోగ ఉపాధ్యాయలకు ఇచ్చిన ఏఒక్క హామీని ప్రభుత్వం సంపూర్ణంగా నెరవేర్చలేదని తెలియజేశారు. మెరుగైన పిఆర్సి, సకాలంలో డిఏలు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులైజేషన్, 30 వేల ప్రమోషన్లు, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ ఇలాంటివి ఒక్కటి అమలు కాలేదని విమర్శించారు. ఈనేపథ్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగ హక్కుల్ని కోసం నిలబడి మనతో కలిసి పోరాటాలు చేసే వారు, ఉద్యమ అభ్యర్థులు అయిన తూర్పు రాయలసీమ టీచర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి.బాబు రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి పోతుల నాగరాజు, టీచర్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ అభ్యర్థి కె.రమాప్రభ మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఉద్యోగ ఉపాధ్యాయులను గ్రాడ్యుయేట్లందరిని కోరుతున్నామని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎస్‌ని రద్దు చేయకుండా జిపిఎస్ అనే మరో నూతన విధానాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, సిపిఎస్ జిపిఎస్ ఏ విధానమైనా ఉద్యోగ ఉపాధ్యాయుల ఉపయోగం లేనిదని తెలిపారు. సిపిఎస్‌ని రద్దుచేసి ఓపిఎస్ అని కచ్చితంగా అమలు చేయాల్సిందే డిమాండ్ చేశారు. పిఎఫ్, ఏపీజిఎల్‌ఐ 1800 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతి రెడ్డి మాట్లాడుతూ గత పిఆర్‌సి సందర్భంగా ఏడు డీఏల బకాయిలు నగదు రూపంలో చెల్లించాల్సి ఉందని, అలాగే బకాయిగా ఉన్న రెండు డిఎలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి బదిలీల కోడ్‌ని తీసుకురావాలని, దాని ద్వారానే బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ చిత్తూరు జిల్లా ప్రధానకార్యదర్శి జీవి రమణ, నాయకులు పిఆర్.మునిరత్నం, రెహానా బేగం, ప్రసన్న కుమార్, కెఎస్‌బి.సూర్య ప్రకాష్, కత్తి శేఖర్, కష్ణమూర్తి, సిపి ప్రకాష్, గాలి సురేష్, దక్షిణామూర్తి, మణిగండన్, ఎస్‌పి బాషా, ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.

పట్టు సాగుకు ప్రోత్సాహం

పలమనేరు, కుప్పం, పుంగనూరు పట్టు పరిశ్రమల విస్తరణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వ్యవసాయ రంగంలో మంచి లాభాలను ఇస్తున్న పట్టుపరిశ్రమలు మరింతగా ప్రోత్సహించి రైతులు ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. జిల్లా కలెక్టర్ బుధవారం నాడు పట్టు పరిశ్రమకు గురించి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఇస్తున్న పలు రాయితీలు గురించి సంబంధిత జాయింట్ డైరెక్టర్ వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక ఎకరా విస్తీర్ణం పెంచితే ఐదు మందికి ఉద్యోగం ఇచ్చినట్టుగా ఉంటుందని డిప్లమా చేసిన వారికి కూడా మంచి అవకాశాలు కల్పించాలని అన్నారు. సంవత్సరానికి ఐదు నుంచి ఆరు పంటలు తీసే అవకాశం ఉన్నందున మంచి ఆదాయం ఈ శాఖ ద్వారా వస్తున్నందున మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 308 వేల ఎకరాలలో 28 మండలాలలో 950 గ్రామాలలో 22,000మంది రైతులు సాగు చేస్తున్నారని ప్రతి 100 గుడ్లకు 75కేజీల వరకు దిగుబడి వస్తోందని మన చాకి కేంద్రాల కు మరిన్ని వసతులు కల్పించి మరింత ఆదాయం వచ్చేలా చూడాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలు అందరికీ అందేలా చూడాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కువ సాగు చేస్తున్న రామకుప్పం శాంతిపురం వీకోట బైరెడ్డిపల్లి పలమనేరు గంగవరం మండలాలలో మరింతగా పెంచేలా చూడాలని, మండలాలలో దీని సాగు వల్ల వస్తున్న లాభాలను గుర్తించేలా చేయాలన్నారు. ప్రధానంగా ఏనుగుల బెడద కూడా ఈ పంటకు తక్కువ ఉన్నందున అటవీ ప్రాంతాలలో ఈ పంటను వేసేలా చూడాలని అన్నారు. సందర్భంగా పరిశ్రమ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందరికీ అందేలా చూడాలని ఇందులో ప్రధానంగా సిల్క్ సమగ్ర, ఆర్‌కెవివై పథకాలు అందరికీ అందేలా చూడాలన్నారు. జిల్లాలో 2వేల ఎకరాల ఈ ఏడాది విస్తీర్ణం పెంచాలని భావించడం జరిగిందని మార్చిలోగా ఈ అంచనాలను చేరుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జై డైరెక్టర్‌తో పాటు అసిస్టెంట్ డైరెక్టర్లు గీత, హనుమంతు నాయక్‌లతోపాటు మోహన్ బాబు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలను ప్రమోట్ చేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఇప్పటికే ఉద్యానపంటలు చాలా ఎక్కువగా ఉన్నాయని అయితే ఎక్కువ మంది మామిడి, టమోటా పంటల వైపు ఉండడం వల్ల కొంత ఇబ్బంది పడటం జరుగుతుందని అయితే ప్రత్యామ్నాయ పంటలను వేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. జిల్లా కలెక్టర్ బుధవారం మధ్యాహ్నం ఉద్యానశాఖ అధికారులతో జిల్లాలు పంటలు పరిస్థితిపై రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఖర్చు తక్కువ ఆదాయం బాగా వచ్చేటట్టు పంటలను ప్రోత్సహించాలని ప్రధానంగా భూసారాన్ని బట్టి పంటలను వేసేలా చూసి రైతులకు అత్యధిక చూడాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలుగా జామ, బొప్పాయి, మిరప, చింత, దానిమ్మ, అరటి, డ్రాగన్ ఫ్రూట్, పాషన్ ఫ్రూట్, ఆమ్లా, కరొండ, వంటి పంటలను ప్రోత్సహించి మంచి ఆదాయం వైపు మొగ్గు చూపేలా చేయాలన్నారు. కొత్తగా పంటలు వేస్తున్న రైతులు మామిడి వైపు రాకుండా ఇతర మంచి ఆదాయం ఉన్న పంటలను ఎన్నుకునేలా వారికి తగినసలహాలు అందించాలని అన్నారు.అదేవిధంగా పంటల ఉత్పత్తి ప్రారంభం నాటు నుంచి రైతులకు అవగాహన కల్పించి మంచి ఆదాయం వచ్చేలా చూడాలన్నారు. మంచి ఆదాయం వచ్చేలా పోలీ హౌస్ ఇతర నిర్మాణాలు, నాణ్యత గల ఉత్పత్తులు వచ్చేలా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నాణ్యత గల కూరగాయలు, పూలు, పండ్లు ఉత్పత్తి చేయించడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూధన్ రెడ్డి, కోటేశ్వర రావులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎన్నికలలో 'పలమనేరు ఏపీఎన్జీఓ సంఘం'

ప్రజాశక్తి- పలమనేరు: విజయవాడలో బుధవారం జరిగిన రాష్ట్ర ఏపీ ఎన్జీఓ సంఘం ఎన్నికల సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, కార్యదర్శి శివారెడ్డిలను పలమనేరు తాలూకా ఎన్జీఓ సంఘం తరపున గాంధీనగర్ ఎన్జీఓ హోంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, కార్యదర్శి జయమ్మ, ఉపాధ్యక్షులు మోహన్ రాంప్రసాద్, శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హరి, కార్యవర్గ సభ్యులు సురేంద్ర, షమీమ్, నాగేశ్వరి, రాజు, బిందు, రాజేంద్ర ప్రసాద్ జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



ఫ్రిజ్‌లో కుళ్లిన మాంసం

హోటళ్లను తనిఖీ చేసిన నగర కమిషనర్

- అపరిశుభ్రంగా వంటశాలలు- నగరంలో 21 జీఈ కేసులు నమోదు


ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరంలోని హోటల్ ఎస్‌పిఎస్ భాస్కర్, విష్ణుభవన్ హోటళ్లను నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొంగారెడ్డిపల్లెలోని ఓ ప్రముఖ హోటల్ వంటశాలలో తనిఖీ చేయగా ఫ్రిజ్‌లో మాంసం, మాంసంతో వండిన పదార్థాలు ఉండడాన్ని గుర్తించి వాటిని తనిఖీ చేశారు. ఇందులో కొన్ని రోజుల క్రితం నుంచి నిల్వ చేసిన రొయ్యలు, చేపలు మాంసాన్ని గుర్తించారు. ఇందులో చాలావరకు కుళ్లిన స్థితిలో ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఇలాంటి హోటల్లో సైతం మాంసం ఉత్పత్తులను ఫ్రిజ్జుల్లో ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ఆహార పదార్థాల శాంపిల్‌లను సీజ్ చేశారు. వంటశాల అపరిశుభ్రంగా ఉండడంతోపాటు, వ్యర్థాలను ఇక్కడే పడేయడం గుర్తించారు. హోటల్లో పనిచేసే సిబ్బంది చేతులకు గ్లౌజులు వేసుకోలేదని, వారి చేతుల శుభ్రతను పరిశీలించారు. వారికి చేసిన ఆరోగ్య పరీక్షలు, ఇతర రికార్డులను పరిశీలించగా రెండేళ్ల నుంచి ఎలాంటి ఆరోగ్య పరీక్షలు చేయించలేదని గుర్తించారు. అనంతరం విష్ణుభవన్ హోటల్లో తనిఖీ చేశారు. హోటల్ వంటశాల, అల్పాహార పదార్థాలను పరిశీలించారు. వంటశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. హోటళ్ల తనిఖీ అనంతరం నగర కమిషనర్ అరుణ మాట్లాడుతూ నగరంలో ఎన్నడూ లేని విధంగా గడిచిన మూడు రోజుల్లో 21జీఈ (గ్యాస్ట్రో ఎంటిరైటిస్) కేసులు నమోదు అయ్యాయని, దీనికి తోడు ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో బుధవారం నగరంలో రద్దీగా ఉండే రెండు హోటల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. హోటల్ ఎస్‌పీఎస్ భాస్కర్‌లో వంటశాలలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, రొయ్యలు, చేపలు చాలా రోజుల క్రితం నిల్వ చేసినట్లు, కుళ్లిన స్థితిలోనూ గుర్తించినట్లు చెప్పారు. ఆహార పదార్థాల శాంపిల్స్ సేకరించామని, ఆహార తనిఖీ నియంత్రణ అధికారులతోనూ చర్చించామని, వారికి కూడా శాంపిల్స్ అందించామన్నారు.

వంటశాల అపరిశుభ్రంగా ఉండడంతోపాటు, వ్యర్థాలను అక్కడే పడేస్తున్నారని, పనిచేసే సిబ్బంది చేతులు శుభ్రంగా లేకపోవడంతో పాటు, వారి సరైన ఆరోగ్య పరీక్షలు చేపట్టడం, పాత్రలను వేడి నీటితో శుభ్రం చేయడం లేదని వివరించారు. నగరపాలక సంస్థకు రూ.5లక్షల అంటే ఎక్కువ పన్ను బకాయిలు ఉన్నారని, భవన నిర్మాణ అనుమతుల రికార్డులు ఒకసారి పరిశీలిస్తామని, హోటల్‌ను మూసివేస్తున్నట్లు తెలిపారు. విష్ణుభవన్ హోటల్‌లోనూ వంటశాలలో శుభ్రత మరింత మెరుగుపరుచుకోవాలని నోటీసులు జారీ చేశామని చెప్పారు. తినే ఆహారం విషయంలో నగర ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కమిషనర్ కోరారు. ప్రధానంగా హోటల్స్‌లో తినేముందు అక్కడి వంటశాలలను ఒకసారి పరిశీలించాలని, ఆహార పదార్థాలు తాజాగా, శుభ్రంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే తినాలని కోరారు. నగర ప్రజలు అపరిశుభ్రత, నాణ్యతలేని ఆహారం కారణంగా జబ్బుల భారినపడరాదని, ఇందుకోసం క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఏసీబీ రామకష్ణుడు, సానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహ, ప్రజారోగ్య, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

రహదారి భద్రత.. జీవితానికి రక్ష..

నేటి నుంచి జనవరి 24వ తేదీ వరకు 34వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు

ద్విచక్ర వాహనదారులకు ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పనిసరి :కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈ నెల 18 నుండి 24వ తేదీ వరకు 34వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్, ఉప రవాణాకమీషనర్ బసిరెడ్డితో కలసి 34వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుందని, వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని దీని ద్వారా ప్రయాణ సమయంలో తలకు గాయం కాకుండా, మరణాలు సంభవించకుండా ఆపగలమని తెలిపారు. రవాణాశాఖ అధికారులు కళాశాలకు వెళ్లి విద్యార్థులకు హెల్మెట్, సీట్ బెల్ట్‌లను వాడడం వలన కలిగే లాభాలను తెలియజేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం 7గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ట్యాక్సీ, బస్సు, లారీ వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లను నిర్వహించాలని తెలిపారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడపరాదని హెచ్చరించారు. వాహనాలకు రేడియం స్టికర్లను అతికించాలని తెలిపారు. రోడ్డు కూడళ్ళ వద్ద ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగించాలని, దీని ద్వారా ప్రమాదాలను నివరించగలమని తెలిపారు. డిటిసి మాట్లాడుతూ నాసిరకం హెల్మెట్‌లను వాడడం వలన లాభం లేదని, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం 4151 ఉన్నదే వాడాలని సూచించారు. ఈవారోత్సవాల్లో భాగంగా సురక్షిత ప్రయాణానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వాహనదారులకు అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంవిఐలు వాసుదేవ రెడ్డి, మధుసూదన్, మురళి, సంబంధిత శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు భద్రతా వారోత్సవాల పోసర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్

మార్చి లోగా హౌసింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలి


గృహనిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : జగనన్న హౌసింగ్ కాలనీలో మార్చి 22వ తేదీ కల్లా హౌసింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో గహనిర్మాణాల పురోగతిపై హౌసింగ్, మెప్మా అధికారులు, సీవోలతో సమీక్ష నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో లేఅవుట్‌లలో ప్రస్తుతం 1,273 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, వీటిని మార్చి కల్లా పూర్తి చేయడానికి కషి చేయాలన్నారు. ఇందుకోసం గహనిర్మాణ లబ్ధిదారులను మెప్మా సీవోలకు, వార్డు కార్యదర్శిలకు మ్యాపింగ్ చేయాలన్నారు. వీరు లబ్ధిదారులను సమన్వయం చేసుకొని నిర్ణీత లక్ష్యంలోపు గహ నిర్మాణాలు పూర్తిచేసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, మెప్మా సీఎంఎం గోపి, సీవోలు పాల్గొన్నారు.

ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి

యాప్‌లో పేరు నమోదు చేసుకొని హాజరు కచ్చితంగా వేయండి

దీర్ఘకాలిక గైర్హాజరు అయిన వారిపై చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతి ప్రభుత్వఉద్యోగికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి చేసిందని, ఇందులో భాగంగా ఎపిఎఫ్ఆర్ఎస్ యాప్‌లో పేరు నమోదుచేసుకొని హాజరు కచ్చితంగా వేయాలని కలెక్టర్ యం.హరి నారాయణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయ సిబ్బంది హాజరు, ముఖఆధారిత హాజరు, స్పందన, జిఎస్ డబ్ల్యూఎస్, రెవెన్యూ, ఇతర సంబంధిత అంశాలపై అన్ని శాఖల విభాగాధిపతులతో తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలలో ప్రతి ఉద్యోగికి ముఖఆధారిత హాజరు అమలు చేయడం జరుగు తున్నదని, ప్రతిఉద్యోగి ఇందుకు సంబంధించిన యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని కచ్చితంగా హాజరు వేసేలా విభాగాధిపతులు చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయ ఉద్యోగి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెలవు కొరకు అనుమతి తీసుకొన్న ఆన్లైన్‌లో కచ్చితంగా అప్లోడ్ చేయాలన్నారు. శాఖల వారీగా విధులకు దీర్ఘకాలిక గైర్హాజరు అయిన వారిపై చర్యలు చేపట్టాలని, ఇప్పటివరకు ఇలా గైర్హాజరు అయిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ ఇచ్చిన అనంతరం తీసుకున్న అందిన సమాధానాలతో కూడిన ఫైల్స్‌ను వెంటనే పంపాలన్నారు. స్పందన అర్జీలపై సత్వరమే స్పందించాలన్నారు. స్పందన, ఏపీ సేవా, మీసేవ తదితర ద్వారా అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. బాల్యవివాహాల నియంత్రణకు ఆర్‌డిఓలు పూర్తిస్థాయిలో కషిచేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పీఆర్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు చంద్ర శేఖర్‌రెడ్డి, దేవానందం, నాగజ్యోతి, హౌసింగ్ పీడీ పద్మ నాభం, జెడ్పిసి ఈఓ ప్రభాకర్ రెడ్డి, సిపిఓ ఉమాదేవి, డ్వామా పిడి గంగాభవాని, డిపిఓ లక్ష్మీ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారులు రాజ్య లక్ష్మి, రబ్బానీ బాష, చిన్నారెడ్డి, మూర్తి అధికారులు పాల్గొన్నారు.

విజయం విద్యాసంస్థలో గణిత అష్టావధానం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త రామచంద్ర కాప్రేకర్ 118వ జయింతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక విజయం దిస్కూల్‌లో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గణిత అష్టావధానం నిర్వహించారు. ప్రముఖ గణిత అవధాని హసనపురం అరుణ శివప్రసాద్ తన 34వ అష్టావధాన కార్యక్రమాన్ని జేవివి, ఏపి గణిత ఫోరం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ రామానుజన్ తర్వాత భారతేదశంలో గర్వించదగ్గ గొప్ప గణిత శాస్త్రవేత్త కాప్రేకర్ అని కానీ గుర్తింపుకు నోచుకోలేకపోయరని అన్నారు. వినోదానికి క్రీడలకు ఒక్కటే కాదు గణితం కూడా క్రీడాసంమే అని కాప్రేకర్ తెలియచేసి అంకెలతో విన్యాసాలు చేశారన్నారు. అనంతరం ఎనిమిది మంది పృక్షకులకు అడిగిన ప్రశ్నలకు అవలీలగా సమాధానం చెబుతూ గణాలు, క్యాలెండర్, వింత చదరాలుపై విలువ, ఘాతాలు, ఒకటిని ప్రధానసంఖ్యచే భాగించే విలువలు, సప్తమ మూలములతో పాటు సమతా విభాగం కన్వీనర్ శ్యామలాదేవి అడిగిన తమఫా లెక్కలకు అవధాని ధార, ధరణతో పూరించారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ లెక్కలు అంటే అంచనా సమస్య సాధాన వినియోగమని ఈ మూడు అంశాలను సాధన చేస్తే గణితంపై భయాన్ని పోగొట్టుకొవచ్చు అన్నారు. అనంతరం విజయం విద్యాసంస్థల డైరెక్టర్ తేజోమూర్తి అవధాని సన్మానిస్తూ అవధాన కార్యక్రమాలు విద్యార్థులలో గణితంపై భయాన్ని పోగొట్టేలా ఆసక్తి పెంచుతున్నట్లు తెలిపారు. విజయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలజమూర్తి మాట్లాడుతూ తమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన తొలి గణిత అష్టావధాన కార్యక్రమం విద్యార్థులను ప్రేరణతో నింపుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి డిగ్రీ కాలేజీ అకాడమిక్ డైరెక్టర్ రాజగోపాల్ నగర శాఖ ప్రధాన కార్యదర్శి హేమాద్రి పాల్గొన్నారు.


గణిత అష్టావధానం చేస్తున్న అరుణ శివప్రసాద్

గర్భిణులు వైద్యపరీక్షలు చేసుకోవాలి



ప్రజాశక్తి -పాలసముద్రం: మండల పరిధిలోని గర్భిణులు నెలసరి వైద్యపరీక్షలు తప్పక చేసుకోవాలని సూపర్వైజర్ సుశీల తెలిపారు. బుధవారం పాలసముద్రం ఆరోగ్య ఉపకేంద్రంలో గర్భిణులకు నిర్వహిస్తున్న ఉచిత వైద్యపరీక్షను ఆమె పరిశీలించారు. సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూమాతా శిశు మరణాలు అరికట్టాలంటే గర్భిణులు ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలని సూచించారు. రక్తపరీక్ష అయిన తరువాతే వైద్యపరీక్షలు చేసుకోవాలని తెలిపారు. అలాగే గర్భిణులు పండ్లు, పాలు, కూరగాయలు వంటి పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు విధిగా వేయించాలని హెచ్చరించారు. అనంతరం గర్భిణులకు బిపి, షుగర్ వంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా, గంగా గౌరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రుక్మాంగద రెడ్డి మృతి తీరనిలోటు

ప్రజాశక్తి- వెదుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లంకు చెందిన విశ్రాంత గ్రామ కార్యదర్శి రుక్మాంగదరెడ్డి మంగళవారం మరణించారు. బుధవారం మధ్యాహ్నం పచ్చికాపల్లంలో అంత్యక్రియలు జరిగాయి. మతునికి భార్యా, ఇద్దరు పిల్లలున్నారు. పలువురు నాయకులు ఆయన మృతికి నివాళి అర్పించారు. ఆయన లేని లోటు తీరదని అన్నారు.

కేంద్రానికి భయపడే ప్యాలెస్‌కే సీఎం పరిమితం




ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: కేంద్రం ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సీబీఐ, సీఐడీ కేసులకు భయపడి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ పరిమితమయ్యారని జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి దేవపత్ని ధనంజయ నాయుడు అన్నారు. గంగాధర నెల్లూరు అన్నక్యాంటీన్‌లో 95 వరోజు సందర్భంగా టిడిపి నేతలు బుధవారం 150 మంది పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కామసాని కోదండరెడ్డి, నెల్లెపల్లి మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యం, టిడిపి మండల అధ్యక్షుడు స్వామిదాస్, నీరజాక్షులురెడ్డి, బుజ్జిబాబు, ఆర్ముగం, రాజేంద్రన్, శంకర్ , కమల్ పాల్గొన్నారు.

పోషకాహారంతోనే అధిక పాలదిగుబడి



ప్రజాశక్తి -పాలసముద్రం : పోషక విలువ కలిగిన పదార్థాలతోనే పాడి పశువులకు అధిక పాలు దిగుబడి వస్తుందని పశు వైద్యాధికారి యసస్వి తెలిపారు. బుధవారం పాలసముద్రం రైతు భరోసా కేంద్రం ఆవరణలో పాడి పశువులకు ఉచిత వైద్యపరీక్ష నిర్వహించారు. పాడి పశువులకు గాలికుంటు టీకాలు వేసుకోవాలని తెలిపారు. చాలామంది పాడి రైతులు ఏకాల వేసుకోవడం వల్ల పాలదిగుబడి తగ్గుతుందని వేసుకోవడం లేదని తెలిపారు. టీకాలు వేయించడం వల్ల పాలు దిగుబడి తగ్గదని తెలిపారు. పాడి పశువులను రెండు రోజులకు ఒకసారి మంచి నీటితో స్వర్ణంగా కడిగి ఉంచాలని తెలిపారు. పాడి పశువు ఆరోగ్యం బాగుంటేనే పాలలో కూడా వెన్నశాతం పెరుగుతుందని సూచించారు. అనంతరం పాడి పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ



ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రంలోని సచివాలయాన్ని తహశీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించి హాజరును చూసి సిబ్బందికి పలు సూచనలను అందజేశారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, సకాలంలో విధులకు హాజరు కావాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఏఎన్ఎం గీత, కార్యదర్శి దివ్యభారతి, వీఆర్వో శ్రీజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'వేమన పద్యాలు దారిచూపే నేస్తాలు'



ప్రజాశక్తి- పలమనేరు: వేమన పద్యాలు దారి చూపే నేస్తాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు తెలంపారు. బుధవారం స్థానిక కళామందిరంలో వేమన జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా విద్యార్థులకు వేమన పద్యపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమన జీవిత సత్యాలను ఆటవెలదుల రూపంలో మనకు అందించారన్నారు. వానలో తడవని వారు వేమన పద్యం రాని తెలుగువారు ఉండరన్న సామెత అతిశయోక్తి కాదన్నారు. మాధవరెడ్డి మాట్లాడుతూ పద్యాలు నేర్చుకోవడం వల్ల ధారణశక్తి పెరుగుతుందని అన్నారు. పద్యాల పోటీకి వివిధ ప్రాంతాల నుంచి 70మంది పిల్లలు హాజరయ్యారు. వీరిలో ఎక్కువ పద్యాలు చెప్పిన జైవర్ధన్, సాయి ధ్యాన్‌చంద్, మానస, నేహ, చరిష్మ భానుసాత్విక, వర్షిణి, డింపుల్, మోహనక్రిష్ణ, ఫిర్దౌస్‌లకు నగదు పురస్కారాలను రత్నబయోటెక్ అధినేత గంగిరెడ్డి, శ్రీపురం శీతారామయ్య అందించారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలందరకూ జ్ఞాపిక, ప్రశంసాపత్రం, పుస్తకం, పెన్నులను బహుమతులుగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి తరపున సరస్థ కార్యదర్శి పుష్ప అందించారు. కార్యక్రమంలో జ్ఞానంగా అమ్మబడి నిర్వాహకులు పద్మనాభ నాయుడు, తిరుపతికి చెందిన కవి డాక్టర్ మౌనికను సత్కరించారు. ఈ కార్యక్రమంత శివశంకర్ రెడ్డి, చంద్రశేఖరయ్య, గిరిధరమూర్తి, గురుమూర్తి, బాలసుబ్రమణ్యం తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టీఆర్‌కు నివాళులు



ప్రజాశక్తి-గంగవరం: గంగవరంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలు మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

కార్వేటినగరం: కార్వేటినగరంలోని గాండ్లమిట్ట కూడలి వద్ద



ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ పేదల కోసం పార్టీ పెట్టి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ డీఎల్‌డీఏ ఛైర్మన్ తిరుమల నాథ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి జనార్దన్ రాజు, కిల్లర్ రైతు సంఘ అధ్యక్షులు నాగేశ్వరరాజు, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ బిసి సంఘ అధ్యక్షులు రవి



యాదవ్ టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, పర్వేజ్, ధనంజయ వర్మ, దస్తగిరి సందాని,సోము, నియాజ్, తదితరులు పాల్గొన్నారు.

– కార్వేటినగరం రాజా వీధిలో ఎన్టీఆర్ చిత్రపటానికి జయ చంద్రయాదవ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, కుమార్, ప్రసాద్, వెంకటేష్, నారాయణరెడ్డి, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

గుడిపల్లి: గుడిపల్లి మండలంలోని 18 గ్రామ పంచాయతీలో 27వ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం నాడు మండల టీడీపీ అధ్యక్షుడు టి.ఎం. బాబు నాయుడు ఆధ్వర్యంలో ద్రావిడ యూనివర్సిటీ ప్రాంగణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్, మాజీ జడ్పీటీసీ బేటప్ప నాయుడు, సర్పంచులు గోపాల్, ఎల్లప్ప, యూనిట్ ఇన్‌ఛార్జిలు, ఉదయ్ కుమార్, సుబ్రమణ్యం, వెంకటేష్, బాలచంద్ర, మాజీ కో ఆప్షన్ మునీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతిని మండల టీడీపీ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ జయచంద్రనాయుడు, సర్పంచ్ కోక జయప్రకాష్ నాయుడు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ హేమచంద్ర నాయుడు, నాయకులు నాగరాజుగౌడు, జనార్ధన్ గౌడ్, రాధాకష్ణన్‌నాయుడు, లోకనాథం నాయుడు, వంశీ, గిరిబాబు, రాజేంద్రనాయుడు, రాధిక, కష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: రామకుప్పంలో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నేతలు మునస్వామి, ఆంజనేయరెడ్డి, చిన్నికష్ణ, చలపతి, నరసింహులు, గంట్లగౌడు, సుబ్రి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలు మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని మార్కెట్ కమిటీ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన పూల మాలలు వేసి పూజలు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌ను మాజీ మంత్రి పునః ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ ఆశయ సాధనకు కషి చేద్దామని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వ తీరును ఆయన ఎండగట్టారు.

గంగాధరనెల్లూరు: పేద, బడుగు, బలహీనవర్గాల చెందిన ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆరాధ్య దైవంగా కొలవబడ్డారని పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షుడు వెంకటేష్, జిల్లా తెలుగు యువత



కార్యనిర్వహ కార్యదర్శి దేవపత్ని ధనంజయ నాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం అన్నారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా బుధవారం గంగాధరనెల్లూరు బస్టాప్ వద్ద ఆయన చిత్రపటానికి టిడిపి నేతలు పూజలు చేసి నివాళులర్పించారు.

నగరి : ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని గాలి



భాను ప్రకాష్ తెలుగుతమ్ముళ్లకు పిలుపునిచ్చారు. బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నగరి టవర్ క్లాక్ వద్ద ఎన్టీఆర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం అన్నదానం నిర్వహించారు.

యాదమరి: ఎన్‌టిఆర్ వర్ధంతి 27వ వర్ధంతి వేడుకలను యాదమరి మండలంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం యాదమరి, కశిరాలలలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం నాయకులు నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. పండ్లు స్వీట్లు పంపిణీ



చేశారు. మండల అధ్యక్షులు మొరార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబీ, ఉపాధ్యక్షుడు సుభాష్ నాయుడు, జిల్లా కార్యదర్శి హేమగిరి పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో వైద్యసేవలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సామాజికపరంగా అందరూ బాగుండాలంటే వైద్యపరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యపరంగా బలంగా ఉండేటట్లు చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉన్నదని అందరూ నిర్ణయించిన ప్రకారం తమతమ విధులు నిర్వహించాలన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో వైద్య ఆరోగ్యపరంగా తీసుకుంటున్న చర్యల మీద పూర్తిస్థాయిలో రివ్యూ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనీమియా సమస్యలు లేకుండా చూడాలని, అలా ఉన్న వారిని గుర్తించి వారికి సరైన వైద్యం ఆహారం అందించాలన్నారు. ప్రధానంగా మహిళలు గర్భిణీస్త్రీలు చిన్నపిల్లల్లో ఇటువంటి లక్షణాలు ఎక్కువగా ఉన్నాయని, వారి ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తున్న డాక్టర్లు ఇటువంటి లక్షణాలున్న వారిని గుర్తించి వారికి సరైన ఆహారం వైద్యం అందించేలా అంగన్వాడీ, వైద్య సిబ్బందిని ఆదేశించాలన్నారు. అలాగే జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని, సీజన్లో వచ్చే సమస్యలను దష్టిలో పెట్టుకుని వారికి మంచి ఆహారం వైద్యం అందించి ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలన్నారు. ఏట్టి పరిస్థితుల్లోనూ మరణాలు జరగకూడదని వారి ఆరోగ్యం ఆహారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో ప్రత్యేక శ్రద్ధలు తీసుకుంటుందని క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉన్నదని అన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ఆరు నుంచి ఏడు మంది ప్రజల ఆరోగ్యం కోసం పనిచేయడం జరుగుతోందని ప్రతి 2000 మందికి వీరు ఉంటున్నారని ప్రజల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. వీలైనంతవరకు ప్రభుత్వ ఆసుపత్రిలోని సుఖప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏదైనా రిస్క్ వస్తే వెంటనే



వారిని పై ఆసుపత్రికి పంపాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కాన్పు అయిన తర్వాత కూడా వారి ఆరోగ్యం పట్ల నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఎన్సీడీ సర్వే వేగవంతం చేసి సర్వే ద్వారా వెల్లడి అయిన అంశాలకు సంబంధించిన వ్యాధిగ్రస్తులకు సరైన వైద్యం అందించాలన్నారు. ఆర్‌సిహెచ్ ద్వారా తల్లులను రిజిస్ట్రేషన్ చేయాలని వారిలో ఏవైనా ఆరోగ్య పరిస్థితులు ఇబ్బందులు ఉన్నట్లయితే గుర్తించి వైద్యం అందించాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ రాకుండా చూడాలని, అలా ఏదైనా జరిగితే వారికి సరైన అవగాహన కల్పించాలన్నారు. ఆర్‌సిహెచ్ ద్వారా పిల్లల రిజిస్ట్రేషన్ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. ఇమ్యునైజేషన్ ప్రక్రియ పెండింగ్ ఉండకూడదని అందరికీ ఇమ్యునైజేషన్ చేయించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని అన్నారు. ఈబిజె ఎస్‌వైలో కాన్పులను నమోదు చేయాలని తప్పనిసరిగా ఈ నమోదు చేస్తే వారికి మేలు చేసిన వారవుతామని అన్నారు.

జిల్లాలో ఉన్న ఐదు సంవత్సరాలలోపు పిల్లలను సాన్స్ రిపోర్టులో పొందుపరచాలని తద్వారా వారి ఆరోగ్య పరిస్థితిలో తెలిసే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రకాశం, డిఐఓ రవిరాజు, డిసిహెచ్ఎస్ బీసీ కే నాయక్, డిపిఎమ్ఓ శ్రీనివాసరావు, ఆర్‌బిఎస్‌కే కోఆర్డినేటర్ సుదర్శన్, డిప్యూటీ డిఎంహెచ్వో హరినాథ్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ అధికారి రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఓ రమేష్ రెడ్డి, డిపిహెచ్ఎన్ఓ రేణుక ప్రభ, ఐసిడిఎస్ పిడి నాగ శైలజ తదితరులు పాల్గొన్నారు.


రేపటి నుంచి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

రేపటి నుంచి దక్షిణ భారతదేశ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెన్నై బిట్స్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 20, 21, 22వతేదీలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రతిరోజు 3గంటల నుండి వాలీబాల్ క్రీడా పోటీలు జరుగుతాయని ఈ పోటీలకు దక్షిణ భారతదేశ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి, రెడ్డప్ప, ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు, ఎమ్మెల్సీ భరత్ పాల్గొన్నారు.

భూ సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి- గంగవరం: జనవరి 23న పలమనేరులో జరగనున్న భూసదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాకాల సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ప్రభుత్వ భూములు దళితులు, పేదలు సాగు చేసుకుంటున్న భూములను గద్దలా తన్నుకు పోతున్నారని అన్నారు. అధికారులను అండదండలను చూసుకుని దౌర్జన్యంగా లాక్కుంటున్నారని ఆరోపించారు. జిల్లాలో ఇప్పటికే వేలాది ఎకరాలు రకరకాల పద్ధతిలో స్వాధీనం చేసుకొని అనుభవిస్తున్నారని విమర్శించారు. జిల్లాలో దళితులకు స్మశాన వాటికలకు స్థలం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. దళితుల స్మశాన వాటిక స్థలం మంజూరుకు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ప్రకటనలకే పరిమితమైందని, ఆచరణలో ఎక్కడా ఒక్క అడుగు ముందుకు వేయలేదని అన్నారు. ఉన్న స్మశానాలను, వాటికి దారులు లేకుండా అగ్రవర్ణాల ప్రజల ఆక్రమణల




ఉన్నాయని వాటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరిరు. అన్యాక్రాంతమైన వేలాది ఎకరాలను భూమిలేని నిరుపేదలకు పంచి పెట్టాలని కోరారు. ఈ సమస్యలన్నిటిపై జనవరి 23వ తేదీన పలమనేరులో జరుగు భూసదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, దడాల సుబ్బారావు హాజరుకానున్నారని కావున జిల్లాలోని వ్యవసాయ కార్మికులు, భూములేని నిరుపేదలు దళితులు పెద్ద ఎత్తున హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గుర్రం సుబ్రహ్మణ్యం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం



ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో చవటగుంట యువత ఆధ్వర్యంలో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. బుధవారం ఫైనల్ మ్యాచ్‌లో మొదటి బహుమతి ఫ్రెండ్స్ లెవెల్స్, రెండవ బహుమతి చవటకుంట యూత్ గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి మాజీఎంపీటీసీ పి.మోహన మురళి బహుమతి చెక్కులు అందజేశారు. బహుమతుల దాత చైతన్ కుమార్‌రెడ్డి తల్లి నందకుమారినీ చవటగుంట యూత్ అభినందించారు. కార్యక్రమంలో చవటగుంట యూత్ ప్రకాష్, అనిల్, కిరణ్, యాదవ్, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఢిల్లీ, విక్కీ, దయానందం, లోకేష్ అమర్నాథ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే చైతన్య కన్స్ట్రక్షన్స్ అధినేత చైతన్య కుమార్‌రెడ్డి బహుమతులు మొదటి బహుమతి రూ.31,111, రెండవ బహుమతి రూ.20,222 క్రీడాకారులకు అందజేసి వారిని అభినందించారు.

ఎంపి మిథున్‌రెడ్డికి ఘనస్వాగతం



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి కుప్పం పర్యటనలో భాగంగా బైరెడ్డిపల్లిలోని డిసిసిబి బ్యాంకు ఛైర్‌పర్సన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి ఇంటింటి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు ఎపికి పూలమాల వేసి దుశాలువతో ఘనంగా సత్కరించారు. పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు ఆయన్ను సత్కరించారు. అనంతరం ఎంపి వెంట కుప్పంకు బయలుదేరి వెళ్లారు. వారి వెంట ఎంపిపి మొగసాల రెడ్డప్ప, వైస్‌ఎంపిపి నారాయణస్వామి, రూపాజై కుమార్, 20 పంచాయతీ పరిధిలోని సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

అరసం రాష్ట్ర మహా సభలను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: 80 వసంతాల సాహితీ నేపధ్య చరిత్ర గల అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 11,12 తేదీల్లో తెనాలి వేదికగా జరుగుతున్న సందర్భంగా అభ్యుదయ భావాలు గల కవులు, రచయితలు జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షవర్గ సభ్యులు సాకం నాగరాజ పిలుపునిచ్చారు. ప్రగతిశీల భావాలకు పట్టుగొమ్మ అరసంతెలుగు నేలపై ప్రగతిశీల దృక్పథంలో ఏర్పడిన తొలి సాహితీ సంస్థ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) 80 ఏళ్లుగా సామాజిక విలువల ఉన్నతీకరణకు కషి చేస్తుందని, రాష్ట్ర అధ్యక్షవర్గ సభ్యులు సాకం నాగరాజ అన్నారు. బుధవారం ఉదయం చిత్తూరు పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా అరసం సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ దేశంలో పెచ్చు పెరిగిపోతున్న మతతత్వ ధోరణులను ప్రతిఘటించడం రచయితలు, కళాకారులు, మేధావుల కర్తవ్యమన్నారు. రచయితలు సామాజిక న్యాయం కోసం ఎలుగెత్తాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటా మోహన్, యువశ్రీ మురళి, నెమిలేటి కిట్టన్న, పేరూరు బాలసుబ్రమణ్యం, గోవిందు, ఎస్టీయూ చిత్తూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవరాజులురెడ్డి, మోహన్, మదన్ మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్

డీఈవోను కలిసిన ఫ్యాప్టో నాయకులు



ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య నాయకులు బుధవారం జిల్లా విద్యాశాఖాధికారిని కలిశారు. ఈనెల 9వ తేది ఫ్యాప్టో నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లాలో ఉపాధ్యాయ సమస్యలపై చర్చలకు ఫ్యాప్టో నేతలను ఆహ్వానించాలని కోరారు. రెండు సంవత్సరాల పాటు ఫ్యాప్టో పాలకవర్గం ఉటుందని విద్యరంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యలపై చర్చలు ఫ్యాప్టో నేతలను ఆహ్వానించాలని కోరారు. ఫ్యాప్టో ఛైర్మెన్ మునాఫ్, కార్యదర్శి హేమాద్రి, కోశాధికారి గోపినాథ్, కో ఛైర్మెన్ మునిర్ అహ్మద్, కో ఛైర్మెన్ రామమూర్తి, డిప్యూటీ కార్యదర్శి జివి రమణ, డిప్యూటీ కార్యదర్శి దేవరాజులురెడ్డి, కిరణ్‌కుమార్, రమేష్‌లను ఆహ్వానించాలని కోరారు.

పేదల గోడు ప్రభుత్వానికి పట్టడం లేదు

ప్రజాశక్తి- పలమనేరు: బుద్ధిమాంద్యంతో బాధపడుతున్న తమ బిడ్డకు పింఛన్ నిష్కారణంగా తొలగించారని బాధితులు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డికి బుధవారం మొర పెట్టుకున్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు ఈసందర్భంగా వారి గోడు వెళ్ళబోసుకున్నారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని 24వ వార్డుకు చెందిన శీనా, శోభాల కుమారుడు నవీన్(18) బుద్ధిమాంద్యంతో బాధ పడుతూ ఉండడంతో ఇప్పటిదాకా పింఛన్ అందుతూ ఉండేది. అయితే తమకు ఇల్లు సాకుగా చూపుతూ ఆ పింఛన్‌ను తొలగించునున్నట్లు నోటీసులు అందించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి పెద్దదిక్కైన శీనా సైతం గుండెజబ్బుతో బాధపడుతున్నాడని, దీంతో శోభా కష్టపడితే గానీ కడుపు నింపుకునే పరిస్థితి లేదంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నవీన్‌కు వస్తున్న పింఛన్ సొమ్ము కుటుంబానికి కాస్త ఆసరాగా ఉండేదని ఇప్పుడు దాన్ని తొలగించేశారని కంటతడి పెట్టారు. దీనిపై అధికారులకు విన్నవించిన పరిశీలిస్తామని చెప్పి రోజులు గడుస్తున్నా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మాజీమంత్రి ఇలాంటి నిజమైన లబ్ధిదారులకు పెన్షన్ తొలగించడం చాలా బాధాకరమని అధికారులు స్పందించి వెంటనే బాధితులకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి బాలాజీ, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆర్బిసి కుట్టి, గిరిబాబు, మైనార్టీ నాయకులు ఖాజాపీర్, బ్రహ్మయ్య, చాంద్ బాషా, నాగరాజరెడ్డి, నదీం పాల్గొన్నారు.

నవరత్నాలతోనే రాష్ట్రాభివృద్ధి



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: నవరత్నాలతోనే రాష్ట్రఅబివృద్ధి సాధ్యమని పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని సెట్టేరి సచివాలయం పరిధిలోని తుంపైనపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపగడపకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్లెట్ ద్వారా వారికి అందుతున్న సంక్షేమ ఫలాలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో చెప్పిన విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవరత్నాల పథకాన్ని ప్రారంభించి ప్రతి పేదవాడు అభివృద్ధి చెందే విధంగా అన్ని సంక్షేమ పథకాలు ప్రారంభించి బడుగు బలహీన వర్గాల వారిని ఆదుకున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, జడ్పిటిసి సోమశేఖర్, తహశీల్దార్ బెన్‌రాజ్, ఏఈలు గురువారెడ్డి, శ్రీధర్, గుణశేఖర్ రెడ్డి, ఏపీవో కిరణ్, సర్పంచ్ మహేంద్ర రెడ్డి, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, భరత్ కుమార్, దొరస్వామి సుమన్‌రెడ్డి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు తృతీయ స్థానం



ప్రజాశక్తి - రామకుప్పం: ఈనెల 14న విజయవాడలోని విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ మైదానంలో శాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్- 18 బాలుర షూటింగ్ బాల్ పోటీలలో చిత్తూరు జిల్లా జట్టు తతీయ స్థానం సాధించిందని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సిఇఓ మురళీకృష్ణ, చీఫ్ కోచ్ బాలాజీ తెలిపారు. ఈవిజయాన్ని మదనపల్లి బిటి కాలేజ్ పిడి స్వర్గీయ గిరిరావుకి అంకితం చేస్తున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి నరేష్ బాబు తెలిపారు. ఈవిజయం పట్ల క్రీడా కారులను పలువురు అభినందించారు.